మనం
తూర్పు గోదావరి
గురువారం | 27 | డిశంబర్ | 2018 | పేజీలు : 8

# 10 వసంతాల జెఎన్‌టియుకె

**కాకినాడ, డిసెంబరు 26(మనం న్యూస్)** : జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ (జెఎన్‌టియుకె) ఆవిర్భవించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27,28వ తేదీలలో జెఎన్‌టియుకె డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ (డిఐసి), కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ (ఎంహెచ్‌ఆర్‌డి)ల సంయుక్తాధ్వర్యంలో టెక్నో ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు.

గురువారం ఉదయం నుండి ప్రారంభమయ్యే ఈ టెక్నో ఫెయిర్‌లో జెఎన్‌టియుకె, అనుబంధ కళాశాలల ఇంజనీరింగ్ విద్యార్థులు సృజనాత్మకతతో కూడిన ఆవిష్కరణలు ,స్టార్టప్ ప్రోగ్రామ్‌లు,ప్రాజెక్ట్‌లను ప్రదర్శిస్తారన్నారు. జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఐఏఎస్ టెక్నో ఫెయిర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేస్తారని, విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్‌లను సందర్శించి విద్యార్థు లకు విలువైన సూచనలు ఇస్తారన్నారు. జిల్లాలోని అన్ని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఈ టెక్నో ఫెయిర్‌లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాల్సిం దిగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు సూచించినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ఈ రెండు రోజుల పాటు జరిగే టెక్నో ఫెయిర్‌కి ప్రతీ ఒక్కరు హాజరు కావచ్చునని, విద్యార్థులు తమ ఆవిష్కరణలు, నూతన సాంకేతిక ప్రక్రియ లకు ఇదొక మంచి సదావకాశమని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు.

# రవీంద్రనాధ్‌కు జెఎన్‌టియుకె పిహెచ్‌డి లభ్యం



**కాకినాడ, డిసెంబరు 26 (మనం న్యూస్)** :గుంటూరు లోని ఆర్‌వి ఆర్ జెసి కాలేజ్ ఆఫ్ ఇంజ నీరింగ్ ఈసిఈ విభాగం నందు అసోసియేట్ ప్రొఫె సర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జె.రవీం ద్రనాధ్ సిద్ధాంత వ్యాసం ''డిజైన్ ఆఫ్ ఎరేయ్ ఎంటెన్నాస్ ఫర్ ద జెనరేషన్ ఆఫ్ షేప్డ్ బీమ్స్'' జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయ నకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. జె.రవీంద్రనాధ్ తన సిద్ధాంత వ్యాసాన్ని గుంటూరులోని ఆర్‌విఆర్ జెసి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆర్‌డి డైరెక్టర్ ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.ఏ.సుధాకర్, విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఏపిపిఎస్‌సి) సభ్యులు ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.కె.పద్మరాజు పర్యవేక్షణలో సమర్పించారు.